FORM G

INVITATION FOR EXPRESSION OF INTEREST FOR M/s VANTAGE MACHINE TOOLS PRIVATE LIMITED OPERATING IN HEAVY MACHINE TOOLS BUSINESS AT D.NO 2-48, GOLLAPALLI, NUZVID MANDAL, ANDHRA PRADESH- 521111

(Under Regulation 36A(1)of the Insolvency and Bankruptcy Board of India (Insolvency Resolution Process for Corporate Persons) Regulations, 2016)

RELEVANT PARTICULARS		
1	Name of the corporate debtor along with PAN/ CIN/ LLP No.	**M/s. Vantage Machine Tools Private Limited.** **PAN: AAECV6909J,** **CIN No: U29246AP2013PTC090019**
2	Address of the registered office	D.No.2-48, Gollapalli, Nuzvid Mandal, Andhra Pradesh- 521111.
3	URL of website	NA
4	Details of place where majority of fixed assets are located	D.No.2-48, Gollapalli, Nuzvid Mandal, Andhra Pradesh- 521111.
5	Installed capacity of main products/ services	Any Interested PRA's can email us @ **ip.vantage2022@gmail.com.**
6	Quantity and value of main products/ services sold in last financial year	As per the AuditedFinancial Statements for the Financial Year 2018-19, the Turnover of the company is Rs.1,20,82,114/-.
7	Number of employees/ workmen	Zero
8	Further details including last available financial statements (with schedules) of two years, lists of creditors, relevant dates for subsequent events of the process are available at:	The documents can be obtained by sending a request E-mail at **ip.vantage2022@gmail.com**
9	Eligibility for resolution applicants under section 25(2)(h) of the Code is available at:	The documents can be obtained by sending a request E-mail at **ip.vantage2022@gmail.com**
10	Last date for receipt of expression of interest	**11.05.2023**
11	Date of issue of provisional list of prospective resolution applicants	**21.05.2023**
12	Last date for submission of objections to provisional list	**26.05.2023**
13	Process email id to submit EOI	**ip.vantage2022@gmail.com**

For any information and clarification please mail to **ip.vantage2022@gmail.com** or call to **9951789558 (CA Chaitanya Kiran) and 9949926945 (N Yogasai)**

Sd/-

CA Dr. Immaneni Eswara Rao
Resolution Professional
IBBI/IPA-001/IP-P01224/2018-19/11943
AFA Valid up to 01/11/2023
Contact Number : 9951789558
Address for Communication: # 40-26-22, Mohiddin Street, Chandramoulipuram, Opp Telephone Exchange, M G Road, Labbipet, Vijayawada, Andhra Pradesh-520010.
For **M/s Vantage Machine Tools Private Limited**

Date: 26-04- 2023
Place : Vijayawada

Size : 8x15

ఫారం - జి

మెసర్స్ వాంటేజ్ మెషిన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డి.నెం.2-48, గొల్లపల్లి, నూజివీడు మండలం, ఆంధ్రప్రదేశ్-521111 వద్ద హెవీ మెషిన్ టూల్స్ వ్యాపారం నిర్వహిస్తున్న సంస్థ గురించి ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానము

(ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్సాల్వెన్సీ తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016 లోని రెగ్యులేషన్ 36ఎ (1) క్రింద)

సంబంధిత వివరములు		
1	PAN / CIN /LLP నెం.తో పాటు కార్పొరేట్ డెటార్ పేరు:	మెస్సర్స్ వాంటేజ్ మిషన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్, **PAN : AAECV6909J** **CIN No : U29246AP2013PTC090019**
2	నమోదిత కార్యాలయ చిరునామా:	డి.నెం.2-48, గొల్లపల్లి, నూజివీడు మండలం, ఆంధ్రప్రదేశ్-521111.
3	URL యొక్క వెబ్‌సైట్	**NA**
4	స్థిరాస్తులలో ఎక్కువభాగం ఉన్న ప్రదేశం వివరములు	డి.నెం.2-48, గొల్లపల్లి, నూజివీడు మండలం, ఆంధ్రప్రదేశ్-521111.
5	ఇనస్టాల్డ్ చేయబడిన ప్రధాన ఉత్పత్తుల సామర్థ్యం / సేవలు	ఆసక్తిగల ఎవరేని PRAలు మా **ip.vantage2022@gmail.com** కు ఇమెయిల్ చేయవచ్చును.
6	గత ఆర్థిక సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు / సేవల పరిమాణం మరియు విలువ :	ఆర్థిక సంవత్సరం 2018-19 కొరకు ఆడిట్ చేయబడిన ఆర్థిక నివేదికల ప్రకారం కంపెనీ టర్నోవరు రూ.1,20,82,114/-
7	ఉద్యోగుల/ కార్మికుల సంఖ్య :	జీరో
8	గత రెండు సంవత్సరాలుగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూళ్ళతో) సహా మరిన్ని వివరాలు, క్రెడిటార్స్ జాబితా, ప్రక్రియ యొక్క తదుపరి ఈవెంట్‌ల సంబంధిత తేదీలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.	**ip.vantage2022@gmail.com** వద్ద అభ్యర్ధన ఇ-మెయిల్ పంపడం ద్వారా డాక్యుమెంట్స్ పొందవచ్చును.
9	కోడ్ యొక్క సెక్షన్ 25(2) (హెచ్) క్రింద దరఖాస్తుదారుల తీర్మానం కొరకు అర్హత	**ip.vantage2022@gmail.com** వద్ద అభ్యర్ధన ఇ-మెయిల్ పంపడం ద్వారా డాక్యుమెంట్స్ పొందవచ్చును.
10	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు చివరి తేదీ :	**11-05-2023**
11	ఔత్సాహిక తీర్మానం దరఖాస్తులదారుల తాత్కాలిక జాబితా జారీ తేది	**21-05-2023**
12	తాత్కాలిక జాబితాకు అభ్యంతరములు దాఖలు చేయుటకు ఆఖరి తేది	**26-05-2023**
13	EOI సమర్పించుటకు ఇ-మెయిల్ ఐడిని ప్రాసెస్ చేయండి	**ip.vantage2022@gmail.com**

గమనిక : ఏదైనా సమాచారము మరియు స్పష్టీకరణ కొరకు దయచేసి మెయిల్ : **ip.vantage2022@gmail.com** కు పంపగలరు లేదా **99517 89558 (CA చైతన్య కిరణ్)** మరియు **99499 26945 (N యోగసాయి)** వారిని సంప్రదించగలరు.

సం/-

CA డా॥ ఇమ్మానేని ఈశ్వరరావు

రిజల్యూషన్ ప్రొఫెషనల్

IBBI/IPA-001/IP-P01224/2018-19/11943

AFA చెల్లుబాటు 01/11/2023 వరకు

సంప్రదించవలసిన నెంబర్ : 99517 89558

అడ్రస్ : 40-26-22, మొహద్దీన్ స్ట్రీట్, చంద్రమౌళీపురం, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఎదురుగా, ఎమ్.జి.రోడ్డు, లబ్బీపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010.

మెస్సర్స్ వాంటేజ్ మిషన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

తేది : **26-04-2023**
ప్రదేశం : విజయవాడ

Size : 8x15

28 YEARS OF BUILDING TRUST

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

PREDICTABLY CONSISTENT



AU Small Finance Bank Limited

(CIN: L36911RJ1996PLC011381)
Registered Office:- 19-A, Dhuleshwar Garden, Ajmer Road, Jaipur 302001, Rajasthan (INDIA)
Tel: +91-141-4110060, Fax No : +91- 141-4110090 Website: www.aubank.in

Statement of Audited Financial Results for the quarter and year ended March 31, 2023

(₹ in Lakhs)

S. No.	Particulars	Quarter ended March 31, 2023 (Audited)	Quarter ended March 31, 2022 (Audited)	Year ended March 31, 2023 (Audited)	Year ended March 31, 2022 (Audited)
1	Total Income from Operations	2,60,791.23	1,97,840.73	9,23,987.25	6,91,542.49
2	Net Profit for the period (before Tax, Exceptional and Extraordinary items)	53,003.86	38,910.66	1,86,463.68	1,45,407.05
3	Net Profit for the period before tax (after Exceptional and Extraordinary items)	53,003.86	38,910.66	1,86,463.68	1,45,407.05
4	Net Profit for the period after tax (after Exceptional and Extraordinary items)	42,463.22	34,607.49	1,42,792.53	1,12,983.42
5	Total Comprehensive Income for the period {Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)}	Refer Note (ii)	Refer Note (ii)	Refer Note (ii)	Refer Note (ii)
6	Equity Share Capital	66,674.51	31,490.00	66,674.51	31,490.00
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance sheet of the previous year	10,31,059.86*	7,19,911.40**	10,31,059.86*	7,19,911.40**
8	Securities Premium Account	3,80,573.24	2,09,335.72	3,80,573.24	2,09,335.72
9	Net worth (Refer Note iii)	10,97,734.37	7,51,401.40	10,97,734.37	7,51,401.40
10	Outstanding Debt	6,29,865.21	5,99,077.86	6,29,865.21	5,99,077.86
11	Outstanding Redeemable Preference Shares	-	-	-	-
12	Debt Equity Ratio (Refer Note iii)	0.34	0.47	0.34	0.47
13	Earnings Per Share (of Rs. 10/- each) (for continuing and discontinued operations) - {(before and after exceptional item) (not annualised)}				
	1. Basic:	6.37	5.51	21.86	18.03
	2. Diluted:	6.34	5.46	21.74	17.85
14	Capital Redemption Reserve	-	-	-	-
15	Debenture Redemption Reserve	-	-	-	-

* As at March 31, 2023 ** As at March 31, 2022

Notes:

(i) The above is an extract of the detailed format of quarter and year ended Financial Results filed with the Stock Exchanges under Regulation 33 & 52 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the quarter and year ended Financial Results are available on the websites of the Stock Exchanges, www.nseindia.com and www.bseindia.com and of the Bank www.aubank.in.

(ii) Information related to the total comprehensive income and other comprehensive income are not furnished as Ind AS is not yet made applicable to Bank.

(iii) Information as required pursuant to Regulation 52(4) of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 Methodology for computation of the ratios is as follow:

Debt-Equity Ratio	Represents the ratio of Borrowings/ Sum of Capital and Reserves & Surplus
Net worth	Net worth represents sum of Capital and Reserves & Surplus.

For AU Small Finance Bank Limited

Sanjay Agarwal
Managing Director & CEO

Date : April 25, 2023

AA+ /Stable CRISIL RATING For Fixed Deposits

1027 Touchpoints
24 21 States + 3 UTs
28,320 Employees

1800 1200 1200
Follow us on /aubankindia

Powering Positive Transformation for

PEOPLE. PLANET. PLANT.

With a carbon footprint of 463 kgCO2/ton* of cementitious material, we have one of the lowest carbon footprints in the cement industry, globally. We are committed to bring positive transformation by contributing towards the preservation of our planet.

*Under Assurance

Dalmia Bharat Limited

DALMIA BHARAT LIMITED

(CIN No: L14200TN2013PLC112346)
Regd. Office: Dalmiapuram - 621651, Distt. Tiruchirapalli (Tamil Nadu)
Phone 91 11 23465100 Website: www.dalmiabharat.com

Extract of the Audited Consolidated and Standalone Financial Results for the quarter and year ended 31st March, 2023

(Rs. Crore)

Particulars	For the quarter ended			For the year ended	
	31-03-23 (Audited)	31-12-22 (Unaudited)	31-03-22 (Audited)*	31-03-23 (Audited)	31-03-22 (Audited)*
Consolidated financial results					
Total income from continuing operations	3,912	3,355	3,380	13,540	11,286
Profit before tax from continuing operations (after exceptional items & share of profit/(loss) of associate and joint venture)	733	288	361	1,325	1,152
Profit for the period/ year from continuing operations	608	214	270	1,083	837
Profit/ (loss) for the period/ year from discontinued operations	1	4	1	(4)	8
Net profit for the period/ year after tax (continuing and discontinued operations)	609	218	271	1,079	845
Net profit for the period/ year after tax and non controlling interest	589	204	266	1,035	816
Total comprehensive income/ (loss) for the period/ year [Comprising Profit for the period (after tax) and Other Comprehensive income (after tax)]	415	287	67	(234)	2,660
Paid-up equity share capital-Face Value Rs. 2/- each	37	37	37	37	37
Other equity				15,591	16,024
Earnings per share from continuing operations (not annualised)					
Basic (In Rupees)	31.39	10.61	14.16	55.44	43.15
Diluted (In Rupees)	31.38	10.61	14.15	55.41	43.10
Earnings per share from discontinued operations (not annualised)					
Basic (In Rupees)	0.03	0.27	0.05	(0.22)	0.45
Diluted (In Rupees)	0.03	0.26	0.05	(0.22)	0.45
Earnings per share from continuing and discontinued operations (not annualised)					
Basic (In Rupees)	31.42	10.88	14.21	55.22	43.60
Diluted (In Rupees)	31.41	10.87	14.20	55.19	43.55
Standalone financial results					
Total income from operations	34	32	34	132	135
Other income	94	11	93	200	214
Profit before tax	95	12	96	205	195
Profit after tax	89	11	96	195	183

* Restated (refer note 4(ii)) of consolidated financial results.

Note :
The above is an extract of the detailed format of financial results for the quarter and year ended 31-03-2023, filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the financial results for the quarter and year ended 31-03-2023 are available on the Stock Exchange websites, www.nseindia.com and www.bseindia.com and on the Company's website www.dalmiabharat.com

Place : New Delhi
Date: 25th April, 2023

(Puneet Yadu Dalmia)
Managing Director & CEO
DIN : 00022633

(Gautam Dalmia)
Managing Director
DIN : 00009758

TATA

TATA STEEL LIMITED

Registered Office: Bombay House, 24, Homi Mody Street, Fort, Mumbai - 400 001, India Tel.: +91 22 6665 8282
Email: cosec@tatasteel.com Website: www.tatasteel.com
CIN: L27100MH1907PLC000260

NOTICE IN RELATION TO FORFEITURE OF PARTLY PAID-UP EQUITY SHARES

Notice is hereby given that Tata Steel Limited ('**Company**') has forfeited the partly paid-up equity shares on which the call money remained unpaid.

The Board of Directors at its meeting held on March 27, 2023, approved the forfeiture of 1,91,630 partly paid-up equity shares of face value ₹10/- each (partly paid-up ₹2.504 per share) (post sub-division 19,16,300 partly paid-up equity shares of face value ₹1/- each), on which the first and final call money remains unpaid, in accordance with the Letter of Offer dated January 22, 2018 and the Articles of Association of the Company.

The Notice of Forfeiture of partly paid-up equity shares and amount paid thereon dated April 21, 2023 have been sent to the partly paid-up equity shareholders by electronic mode on April 21, 2023 and by physical mode on April 24, 2023.

For any queries/ correspondence, kindly contact the Company or the Registrar at:

Link Intime India Private Limited (Unit:Tata Steel Limited)
C-101, 1st Floor, 247 Park, Lal Bahadur Shastri Marg, Vikhroli (West), Mumbai – 400 083, Maharashtra, India.

Contact Person: Mr. Sumeet Deshpande
Telephone: +91 810 811 4949, Fax: +91 22 4918 6195
E-mail:tsl.call1@linkintime.co.in Website: www.linkintime.co.in
SEBI Registration No.: INR000004058

Tata Steel Limited
Sd/-
Parvatheesam Kanchinadham
Company Secretary &
Chief Legal Officer (Corporate & Compliance)

April 25, 2023
Mumbai

TATA STEEL

FORM G

INVITATION FOR EXPRESSION OF INTEREST FOR M/s VANTAGE MACHINE TOOLS PRIVATE LIMITED OPERATING IN HEAVY MACHINE TOOLS BUSINESS AT D.NO 2-48, GOLLAPALLI, NUZVID MANDAL, ANDHRA PRADESH- 521111
(Under Regulation 36A(1)of the Insolvency and Bankruptcy Board of India (Insolvency Resolution Process for Corporate Persons) Regulations, 2016)

RELEVANT PARTICULARS

1	Name of the corporate debtor along with PAN/ CIN/ LLP No.	**M/s. Vantage Machine Tools Private Limited. PAN: AAECV6909J, CIN No: U29246AP2013PTC090019**
2	Address of the registered office	D.No.2-48, Gollapalli, Nuzvid Mandal, Andhra Pradesh- 521111.
3	URL of website	NA
4	Details of place where majority of fixed assets are located	D.No.2-48, Gollapalli, Nuzvid Mandal, Andhra Pradesh- 521111.
5	Installed capacity of main products/ services	Any Interested PRA's can email us @ **ip.vantage2022@gmail.com.**
6	Quantity and value of main products/ services sold in last financial year	As per the AuditedFinancial Statements for the Financial Year 2018-19, the Turnover of the company is Rs.1,20,82,114/-.
7	Number of employees/ workmen	Zero
8	Further details including last available financial statements (with schedules) of two years, lists of creditors, relevant dates for subsequent events of the process are available at:	The documents can be obtained by sending a request E-mail at **ip.vantage2022@gmail.com**
9	Eligibility for resolution applicants under section 25(2)(h) of the Code is available at:	The documents can be obtained by sending a request E-mail at **ip.vantage2022@gmail.com**
10	Last date for receipt of expression of interest	**11.05.2023**
11	Date of issue of provisional list of prospective resolution applicants	**21.05.2023**
12	Last date for submission of objections to provisional list	**26.05.2023**
13	Process email id to submit EOI	**ip.vantage2022@gmail.com**

For any information and clarification please mail to **ip.vantage2022@gmail.com** or call to **9951789558 (CA Chaitanya Kiran) and 9949926945 (N Yogasai)**

Sd/-
CA Dr. Immaneni Eswara Rao
Resolution Professional
IBBI/IPA-001/IP-P01224/2018-19/11943
AFA Valid up to 01/11/2023
Contact Number : 9951789558
Address for Communication: # 40-26-22, Mohiddin Street, Chandramoulipuram, Opp Telephone Exchange, M G Road, Labbipet, Vijayawada, Andhra Pradesh-520010.
For **M/s Vantage Machine Tools Private Limited**

Date: 26-04- 2023
Place : Vijayawada

FORM G (Re-issue)

INVITATION FOR EXPRESSION OF INTEREST FOR S. KUMARS LIMITED
(Under Regulation 36A (1) of the Insolvency and Bankruptcy (Insolvency Resolution Process for Corporate Persons) Regulations, 2016

RELEVANT PARTICULARS

1.	Name of the corporate debtor along with PAN / CIN/ LLP No.	**S. Kumars Limited CIN: U17100MH1972PLC015956**
2.	Address of the registered office	Niranjan, 99, Marine Drive, Mumbai- 400002
3	URL of website	https://insolvencyandbankruptcy.in/cirp/s-kumars-limited/
4.	Details of place where majority of fixed assets are located	3A, A.B. Road, Industrial Area No 2, Dewas, Madhya Pradesh - 455001
5.	Installed capacity of main products /	To produce 40,000 Meters per day of fabric (Unit is not operational since April 2021)
6	Quantity and value of main products/ services sold in last financial year	Corporate Debtor is engaged in textile manufacturing. In FY 21-22, Revenue from Operations was Rs 18.65 crores (Unit is not operational since April 2021)
7	Number of employees/ workmen	5 employees as on the date of publishing the Form G
8	Further details including last available financial statements (with schedules) of two years, lists of creditors, relevant dates for subsequent events of the process are available at:	Audited Balance Sheet of last 2 years and other details are available at - https://insolvencyandbankruptcy.in/cirp/s-kumars-limited/ Or email at s.kumars.ibc@gmail.com
9.	Eligibility for resolution applicants under section 25(2)(h) of the Code is available at:	https://insolvencyandbankruptcy.in/cirp/s-kumars-limited/ Or email at s.kumars.ibc@gmail.com
10.	Last date for receipt of expression of interest	11-05-2023
11.	Date of issue of provisional list of prospective resolution applicants	21-05-2023
12.	Last date for submission of objections to provisional list	26-05-2023
13.	Process email id to submit EOI	s.kumars.ibc@gmail.com

Sd/-
AAA Insolvency Professionals LLP
IBBI/IPE-0002/IPA-1/2022-23/50001
Resolution Professional
Hemant Shah, Partner, AAA Insolvency Professionals LLP
the authorised partner in the matter of S. Kumars Limited
(AFA Valid till: 22-11-2023)

Date : 26.04.2023
Place : Mumbai

నేడు వసతి దీవెన ఆర్థిక సాయం విడుదల

విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.912.71 కోట్లు జమ

ఈనాడు డిజిటల్, అమరావతి: జగనన్న వసతి దీవెన పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 9,55,662 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి రూ. 912. 71 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జమ చేయనుంది. అనంతపురం జిల్లా నార్పలలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్ బటన్‌నొక్కి ఈ మొత్తాన్ని విడుదల చేయనున్నారు. బుధవారం జమ చేయనున్న రూ. 912. 71 కోట్లతో కలిపి ఇప్పటివరకు రూ. 4,275. 76 కోట్లు జమ చేసినట్లు ప్రభుత్వం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.

ముఖ్యమంత్రి పర్యటన.. జేఎన్‌టీయూ పరీక్షలు వాయిదా

సభకు విద్యార్థులను తరలించేందుకు వీలుగా అధికారుల నిర్ణయం

నార్పలలో సీఎం కాన్వాయ్ ప్రయాణించే మార్గంలో ఏర్పాటు చేసిన బారికేడ్లు

అనంతపురం (జేఎన్‌టీయూ, ఆర్టీసీ, నార్పల, ఎస్కేయూ) - న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి జగన్ పర్యటనకు విద్యార్థులను తరలించడానికి వీలుగా ఏకంగా జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల పరీక్షలను వాయిదా వేశారు. బుధవారం అనంతపురం జిల్లా నార్పలలో నిర్వహించనున్న జగనన్న వసతిదీవెన పథకం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. ఈ బహిరంగసభకు అనంతపురంలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల నుంచి 800 మంది విద్యార్థులను తరలించాలని అధికారికంగా ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. సభ జరిగే రోజునే నాలుగో సంవత్సరం విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు, ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఇంటర్నల్ పరీక్షలు జరగాల్సి ఉంది. అయినప్పటికీ విద్యార్థులను సభకు తరలించడానికి వర్సిటీ అధికారులు పరీక్షలను వాయిదా వేశారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి అనంతపురం జేఎన్‌టీయూకి చెందిన అచార్యులే. దీంతో విద్యార్థులను తరలించడంలో ఆయన చొరవ చూపినట్లు తెలుస్తోంది. వసతి దీవెన లబ్ధిదారులైన విద్యార్థులంతా బహిరంగ సభకు రావాల్సిందేనని శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల బస్సులను ముఖ్యమంత్రి పర్యటనకు కేటాయించడంతో తల్లిదండ్రులే తమ పిల్లలను పాఠశాలలకు తీసుకురావాలని పాఠశాల యాజమాన్యాలు సూచించాయి. మరోవైపు నార్పలలో సీఎం కాన్వాయ్ ప్రయాణించే దారిలో 2కి.మీ. మేర బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మీనాకృతిలో భోగాపురం విమానాశ్రయం!

3న శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు

ఈనాడు, విజయనగరం: విజయనగరం జిల్లా భోగాపురంలో తలపెట్టిన గ్రీన్‌ఫీల్డు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 'నీటిలో ఈత కొడుతున్న చేప ఆకారంలో' నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిసింది. జీఎంఆర్ సంస్థ నూతన హంగులతో దీన్ని నిర్మించనుంది. దిల్లీ, హైదరాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేసిన అనుభవం ఈ సంస్థకు ఉంది. భోగాపురం ప్రాజెక్ట్‌తో దేశంలోని మూడో అంతర్జాతీయ విమానాశ్రయం పనులు దక్కించుకున్న సంస్థగా జీఎంఆర్ గుర్తింపు పొందింది. విమానాశ్రయ పనులకు మే 3వ తేదీన సీఎం జగన్ శంకుస్థాపన చేయనున్నారు. ఇందుకనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎయిర్ స్పేస్, ఇండస్ట్రియల్, ఎడ్యుకేషన్, హెల్త్‌కేర్ జోన్లతో విమానాశ్రయం తొలిదశ నిర్మాణ పనులకు జీఎంఆర్ సంస్థ రూ.2,500 కోట్లు వెచ్చించనుంది. ఎయిర్ సిటీ, విడి భాగాల తయారీ పరిశ్రమలు, ఆరోగ్య, అతిథి రంగాలను అభివృద్ధి చేయనుంది. జాతీయ రహదారి-16కు, తూర్పు తీరానికి మధ్య ఈ విమానాశ్రయాన్ని నిర్మించనుంది. ప్రారంభంలో ఏటా 6.8 లక్షల మంది ప్రయాణికులకు విమానయాన సేవలు అందిస్తూ.. అంచెలంచెలుగా 40 లక్షలకు పెంచాలని లక్ష్యం. మే 3న అధికారికంగా శంకుస్థాపన జరిగినా.. ఆ నెలాఖరు లేదా జూన్ తొలి వారంలో పనులకు శ్రీకారం చుట్టేందుకు జీఎంఆర్ సంస్థ సన్నాహాలు చేసుకుంటోంది. 24-30 నెలల్లో విమానాశ్రయం నిర్మాణం పూర్తి చేయాలని సంస్థ భావిస్తుంది.

రిజిస్ట్రేషన్ యూజర్ ఛార్జీలు భారీగా పెంపు

- ఒక్కో డాక్యుమెంట్‌పై అదనంగా రూ.750 భారం

ఈనాడు, అమరావతి: ప్రభుత్వం చడీచప్పుడు లేకుండా డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ యూజర్ ఛార్జీలను ఏకంగా పదింతలు పెంచేసింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. 24 గంటల్లో ఉత్తర్వులను అమలుచేయాలని జిల్లా అధికారులను రిజిస్ట్రేషన్స్, స్టాంపుల శాఖ ఆదేశించింది. మంగళవారం నుంచి అమల్లోకి వచ్చిన యూజర్ ఛార్జీలవల్ల ఒక్కో డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌పై అదనంగా సుమారు రూ. 750 వరకు భారం పడనుంది. ఆయా ప్రాంతాల్లోని ఆస్తుల మార్కెట్ విలువను తెలియచేస్తూ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ధ్రువీకరణపత్రాన్ని అందచేస్తుంది. దీనికి ఇప్పటివరకు రూ. 10 తీసుకుంటుండగా సవరించిన ధరల ప్రకారం రూ. 50 చెల్లించాలి. ప్రతి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ ఛార్జి కింద ప్రస్తుతం రూ. 100 నుంచి రూ. 200 వరకు వసూలు చేస్తున్నారు. దీనిని రూ. 500 చేశారు. రిజిస్ట్రేషన్ జరిగిన ఆస్తి తాలూకా దస్తావేజు నకలుకు ఇప్పటివరకు రూ. 20 చెల్లిస్తున్నారు. దీని ఖరీదు రూ. 100 అయింది. 30 ఏళ్లలోపు వివరాలు తెలుసుకునేందుకు ఈసీ తీసుకుంటే ఫీజు కింద రూ. 200, అంతకంటే ఎక్కువ కాలానికి తీసుకుంటే రూ. 500 తీసుకుంటున్నారు. దీనికి యూజర్ ఛార్జి ప్రస్తుతం రూ. 10 ఉండగా రూ. 100 చేశారు. రిజిస్ట్రేషన్ చేయదలిచిన దస్తావేజులు పది దాటితే ఒక్కొక్క పేజీకి ప్రస్తుతం తీసుకునే రూ. 5ను రూ. 10గా నిర్ణయించారు. కంప్యూటర్ ఎయిడెడ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్ (కార్డ్) కింద అందించే సేవల్లో భాగంగా హార్డ్‌వేర్, నెట్ వర్కింగ్ ఎక్విప్‌మెంట్, పవర్ బ్యాకప్, విద్యుత్తు వినియోగ బిల్లు, ఇతర అవసరాలకు ఖర్చులు పెరిగాయని పేర్కొంటూ ఈ పెంపు నిర్ణయం తీసుకున్నారు.

నాన్ జ్యుడిషియల్ స్టాంపులకు కొరత

అవసరాలకు తగ్గట్లు నాన్-జ్యుడిషియల్ స్టాంపులను కక్షిదారులకు అందుబాటులో ఉంచడంలో రిజిస్ట్రేషన్స్, స్టాంపుల శాఖ విఫలమవుతోంది. రిజిస్ట్రేషన్స్, ఒప్పందాలు, అఫిడవిట్, ఇతర అవసరాల నిమిత్తం ఉపయోగించే ఈ స్టాంపులు కొన్ని జిల్లాల్లోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కానీ, వెండర్ల వద్ద కానీ లభించడం లేదు. విశాఖలాంటిచోట్ల వెండర్లు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కర్నూలు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రూ. 100 స్టాంపులు మాత్రమే విక్రయిస్తున్నారు. మరికొన్ని చోట్ల రూ. 10, 50, 20 స్టాంపులు దొరకడంలేదు. దీంతో కొందరు తప్పని పరిస్థితుల్లో రూ. వంద స్టాంపులను కొనుగోలు చేస్తున్నారు. అమలాపురం, మదనపల్లి, ఒంగోలు వంటిచోట్ల కూడా స్టాంపుల కొరత ఎక్కువగా ఉంది. డిమాండు లేని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి వీటిని తెప్పించే చర్యలు కొన్ని జిల్లాల్లో జరుగుతున్నాయి.

సేవల వారీగా సవరించిన ఛార్జీలు

సర్వీస్ పేరు	ప్రస్తుత ధర	కొత్త ధర
మార్కెట్ విలువ ఖరారు ధ్రువపత్రం	రూ. 10	రూ. 50
ఈసీ సర్టిఫికెట్ యూజర్ ఛార్జి	10	100
సర్టిఫైడ్ కాపీ	20	100
ప్రతి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ ఛార్జి	100-200	500
రిజిస్ట్రేషన్ చేయదల్చిన పేజీలు పది దాటితే ఒక్కో పేజీకి	5	10
రూ. 5 వేలలోపు స్టాంపులు కొనుగోలు చేస్తే	10	50
రూ. 5 వేల కంటే స్టాంపులు కొనుగోలు చేస్తే	20	100
రూ. 10,000 నుంచి 99,999 మధ్యన కొనుగోలుచేస్తే	10	50
రూ. 1,00,000 కంటే ఎక్కువగా కొనుగోలుచేస్తే	20	100
సర్టిఫైడ్ ఫర్మ్ రిజిస్ట్రేషన్ (పరిశ్రమ స్థాపనకు సంబంధించి)	50	100
రిజిస్టర్డ్ సొసైటీ సర్టిఫైడ్ కాపీ	50	100

తెలంగాణలో పట్టుకున్న ఇసుక లారీల సంగతేంటి?

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఆయా మండలాల్లోని ఇసుక రీచ్‌ల నుంచి నిత్యం సగటున 100 లారీలకుపైనే ఇసుక తరలిపోతోంది. రాత్రి 8, 9 గంటలకు మొదలయ్యే ఈ రవాణా, తెల్లవార్లూ సాగుతోంది. కొంతకాలంగా ఈ అక్రమ రవాణా యథేచ్ఛగా అవుతోంది.

కళ్లకు గంతలు కట్టేసుకున్న అధికారులు

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక కార్యదళం (ఎస్ఈబీ) ఉంది. ఇంకా గనులశాఖ అధికారులు, పోలీసులు, రెవెన్యూ, విజిలెన్స్ విభాగాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నప్పటికీ తెలంగాణకు నిత్యం వందల సంఖ్యలో లారీల్లో ఇసుక అక్రమంగా తరలిపోతున్నాసరే ఏ ఒక్క శాఖ అధికారులూ అడ్డుకోవడం లేదు. ఇసుక దందా వెనుక అధికార పార్టీకి చెందిన కీలక వ్యక్తులు ఉండటంతో వీరంతా కళ్లకు గంతలు కట్టేసుకున్నారు. 12, 14 టైర్ల లారీల్లో గరిష్ఠంగా 30-35 టన్నుల వరకే ఇసుక రవాణా చేయాల్సి ఉండగా, 50 టన్నుల వరకు ఇసుక లోడ్ చేసుకొని తీసుకెళ్తున్నారు. దీనివల్ల రహదారులు త్వరగా దెబ్బతింటాయని తెలిసినా రవాణాశాఖ అధికారులు కేసులు నమోదు చేయడంలేదు. ఈ లారీలను అడ్డుకోకుండా చూసేందుకు అన్ని శాఖలకు కలిపి.. సగటున లారీకి కొంత మొత్తం చొప్పున చెల్లిస్తుంటారనే ఆరోపణలు సైతం ఉన్నాయి.

టీఎస్‌ఎండీసీ అధికారుల నిఘాతో

తెలంగాణలో ఇసుక విక్రయాలు అక్కడి తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టీఎస్ఎండీసీ) ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. అయితే లక్ష్యానికి మించి ఇసుక విక్రయాలు జరగకపోవడం వెనుక కారణం ఏమిటనేదానిపై ఆ అధికారులు దృష్టిసారించారు. ఇందులో భాగంగా ఏపీ నుంచి పెద్దఎత్తున హైదరాబాద్‌కు ఇసుక రవాణా అవుతోందని గుర్తించారు. దీనిపై నిఘా పెట్టడంతో మూడు రోజుల క్రితం ఒకే సమయంలో వరుసగా ఏపీ నుంచి హైదరాబాద్‌కు ఇసుక లోడ్‌తో వెళుతున్న 15 లారీలను గుర్తించారు.

తెలంగాణ అధికారులే నయం

ఏపీలోని అధికారులు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీల జోలికి వెళ్లే సాహసం చేయలేని దుస్థితిలో ఉంటే.. తెలంగాణ అధికారులు మాత్రం పలు సందర్భాల్లో వీటిని అడ్డుకొని కేసులు పెడుతున్నారు. అనేకసార్లు అక్కడి పోలీసులు కేసులు నమోదు చేయగా, తెలంగాణ రవాణాశాఖ అధికారులూ పలుమార్లు అధిక లోడ్‌తో వెళుతున్న లారీలను సీజ్ చేశారు. ఇప్పుడు టీఎస్ఎండీసీ అధికారులు సైతం నిఘా పెట్టారు.

నీడ.. నీ జాడేది?

బెంగళూరులో 'జీరో షాడో డే'

స్తంభం నీడ ఏర్పడకపోవడాన్ని ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థులు

బెంగళూరులో మంగళవారం మధ్యాహ్నం కొద్దిసేపు నీడ కనిపించలేదు. మధ్యాహ్నం 12.18 గంటల నుంచి 3 నిమిషాల పాటు క్రమంగా తగ్గుతూ వచ్చిన నీడ కొన్ని క్షణాలపాటు కనిపించకుండా పోయింది. నెహ్రూ నక్షత్రశాలతో పాటు కళాశాలలు, ప్రముఖ కూడళ్ల వద్ద విద్యార్థులు తమ నీడ మాయమయ్యే క్రమాన్ని పరిశీలించారు. 'జీరో షాడో డే'గా పిలిచే అరుదైన ఘటన ఆగస్టు 18న మరోసారి వస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు. 'ఈ ప్రక్రియను ఏడాదిలో రెండు సార్లు చూడొచ్చు. కర్ణాటక - మకర రేఖల మధ్య ఉన్న ప్రాంతాల్లోనే కనిపిస్తుంది. జీరో షాడో సమయంలో ఆయా ప్రాంతాల్లోని వస్తువులు ఉన్న అక్షాంశానికి సమాంతరంగా సూర్యుడు వస్తాడు. అంటే సూర్య కిరణాలు నిటారుగా వస్తువుపై పడటం వల్ల వాటి నీడ ఏర్పడదు' అని శాస్త్రవేత్తలు వివరించారు.

– న్యూస్‌టుడే, బెంగళూరు (మల్లేశ్వరం)

ఉగాది పురస్కారాల ప్రదానం

ఉగాది పురస్కారాలు అందుకున్న గోపీకృష్ణ, డాక్టర్ గోపాలకృష్ణ గోఖలే, పసుమర్తి పావని, సత్యం నాయుడు, మాదిరెడ్డి కొండారెడ్డి, గోపీచంద్, సుభాష్‌బాబు, చిత్రంలో హోంమంత్రి తానేటి వనిత, అకాడమీ ఛైర్‌పర్సన్ లక్ష్మీపార్వతి, సంచాలకులు రామకృష్ణ, ఏఎన్‌యూ వీసీ రాజశేఖర్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం మంగళవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా జరిగింది. రాష్ట్ర హోం మంత్రి మంత్రి తానేటి వనిత, అకాడమీ ఛైర్‌పర్సన్ లక్ష్మీపార్వతి, సంచాలకుడు రామకృష్ణ, వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పాల్గొని వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి పురస్కారాలు అందజేశారు. విద్య, శాస్త్ర సాంకేతిక రంగంలో గోపీకృష్ణ, వైద్యం- డాక్టర్ గోపాలకృష్ణ గోఖలే, లలిత కళలు- పసుమర్తి పావని, జానపదం, నాటక రంగం- సత్యంనాయుడు, సేవ- మాదిరెడ్డి కొండారెడ్డి, వ్యవసాయం- గోపీచంద్, చిత్రకళలో సుభాష్‌బాబులకు పురస్కారాలు అందజేసి సత్కరించారు.

ఆస్తి పన్ను.. వీర బాదుడు

(మొదటి పేజీ తరువాయి)

పెంచారు. 2023-24లో రూ. 1,63,706కి పెరిగింది.

- విశాఖలోని ఎంవీపీకాలనీ సెక్టార్-8లో ఓ మధ్య తరగతి కుటుంబం నివసిస్తున్న ఇంటికి మూడేళ్లలో ఆస్తి పన్ను రూ. 2,058 పెరిగింది. పాత విధానంలో ఏటా రూ. 3,952 చెల్లించేవారు. కొత్త విధానంలో 2021-22లో రూ. 4,544కి చేరగా, 2022-23లో రూ. 5,226, 2023-24 నాటికి రూ. 6,010కి పెంచారు.
- గుంటూరులోని అరండల్‌పేటలో ఒక వాణిజ్య భవనానికి మూడేళ్ల క్రితం రూ. 76,058 చెల్లించిన వార్షిక ఆస్తి పన్ను 2023-24 నాటికి 87,044కి పెరిగింది. కొత్త విధానంలో పడిన భారం.. రూ. 10,986. గోరంట్లలో ఒక ఫ్లాట్‌కు అంతక్రితం ఆస్తిపన్ను రూ. 2,992 చెల్లించగా, 2021-22లో రూ. 3,440కి, 2022-23లో రూ. 3,956కి చేరింది. తాజాగా రూ. 4,264కి పెంచారు. మూడేళ్లలో పెరిగింది రూ. 1,272.

వసూళ్లలోనూ దుందుడుకు చర్యలు

ఆస్తి పన్ను వసూళ్లలోనూ మున్సిపల్ అధికారులు ప్రజలపై తీవ్ర ఒత్తిడి పెంచుతున్నారు. వార్డు వాలంటీర్లు, సచివాలయాల ఉద్యోగులను ఇళ్లకు పంపి పన్ను చెల్లించకపోతే ఆస్తులు జప్తు చేస్తామని బెదిరిస్తున్నారు. వీరికి పుర, నగరపాలక సంస్థల్లోని రెవెన్యూ సిబ్బంది తోడవుతున్నారు. వీధుల్లో ఆస్తుల జప్తు వాహనాలను తిప్పుతూ ప్రజలను భయభ్రాంతులను చేయడం, కుళాయి కనెక్షన్లు తొలగించడం వంటి దుందుడుకు చర్యలకు పాల్పడుతున్నట్లు పట్టణవాసులు వాపోతున్నారు. ఏపీ పట్టణ పౌర సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సీహెచ్ బాబూరావు 'ఈనాడు'తో మాట్లాడుతూ 'ఆస్తి మూల ధన విలువ ఆధారంగా ఆస్తి పన్ను విధింపు విధానం ప్రజలకు తీవ్ర భారమవుతుందని మొదటి నుంచి చెబుతున్నాం. పెద్దగా పెరుగుదల ఉండదని ప్రభుత్వం బుకాయించింది. ఐదేళ్లలో పన్ను పెరుగుదల 100 శాతానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నాం. వార్షిక అద్దె ప్రాతిపదికన గతంలో ఐదేళ్లకోసారి పన్నులు సవరించేవారు. గరిష్ఠంగా 40% పెంచేవారు. కొత్త విధానం అమలుతో పట్టణ ప్రజలు కొన్నాళ్లకు ఇళ్లు అమ్ముకోవాల్సి వస్తుంది' అని అన్నారు.

పట్టణ స్థానిక సంస్థల్లో మూడేళ్లలో వివిధ కేటగిరీల్లో పాత బకాయిలతో కలిపి ఆస్తి పన్ను మొత్తం డిమాండ్, వసూలు చేసింది

ఏడాది	డిమాండ్ (రూ.కోట్లలో)	వసూళ్లు (రూ.కోట్లలో)
2020–21	2,949.53	1,182.18
2021–22	3,128.64	1,413.95
2022–23	3,913.77	2,007.39

ఉద్యమిస్తున్నా.. ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదు

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని డిమాండ్ చేశారు. ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం ఉద్యోగులను ఇబ్బంది పెడుతోందని, అధికారుల స్థాయిలో సమావేశాలు పెడుతున్నారే తప్ప సమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. డీఏ ఇస్తామని ప్రభుత్వం చెప్పకుండా.. ఓ ఉద్యోగ సంఘ నాయకుడితో చెప్పించి గందరగోళానికి గురిచేస్తోందని ఆరోపించారు. ఈ నెల 29న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అంశంపై ధర్నా, 28న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు డి. శ్రీనివాసరావు, ఎస్. శ్రీనివాస్, శీనయ్య, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్థిక మంత్రి చెప్పేవి అబద్ధాలే: బొప్పరాజు

రాష్ట్ర వార్షికాదాయం రూ. 1.20లక్షల కోట్లయితే, అందులో ఉద్యోగులకే రూ. 90 వేల కోట్లు ఖర్చవుతోందని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి చెబుతున్నది అబద్ధమని ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. ఉద్యోగులకు రూ. 60 వేల కోట్లే కేటాయిస్తున్నారన్నారు. మంగళవారం కాకినాడలో ధర్నా చౌక్ వద్ద ఏపీ జేఏసీ అమరావతి కాకినాడ జిల్లా శాఖ తలపెట్టిన ఆందోళనలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఆదాయమంతా ఉద్యోగులకే సరిపోతుందనే ధోరణిలో మంత్రి మాట్లాడటం సరికాదన్నారు. వాలంటీర్లు, సలహాదారులు, కన్సల్టెంట్ల వేతనాలు, భృతినీ ఉద్యోగుల ఖాతాలో వేయడం దారుణమన్నారు. 28న విజయవాడలో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో తాడోపేడో తేల్చుకుంటామన్నారు.

ఆదేశాలిచ్చినా అక్రమ తవ్వకాలను నిలువరించలేదేం?

(మొదటి పేజీ తరువాయి)

తవ్వకాలు ఇంకా కొనసాగుతున్నాయంటూ సురేంద్రబాబు కోర్టుధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేశారు. మంగళవారం జరిగిన విచారణలో పిటిషనర్ తరపు న్యాయవాది మహేశ్వరరావు వాదనలు వినిపిస్తూ.. అక్రమ మైనింగ్ కొనసాగుతోందంటూ అందుకు సంబంధించిన ఫొటోలను కోర్టు ముందు ఉంచారు. అక్రమ తవ్వకాల వల్ల ఇటీవల ఓ వ్యక్తి మరణించారన్నారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ వాదనల్లో వాస్తవం లేదన్నారు. కాలువ గట్టును ఆనుకుని ఉన్న ప్రైవేటు భూముల్లో మట్టి తవ్వుతున్నారని చెప్పారు. ఆ వాదనలను తోసిపుచ్చిన ధర్మాసనం.. అధికారుల హాజరుకు ఆదేశించింది.

ఇక శనివారాల్లోనూ పాస్‌పోర్టు సేవలు

(మొదటి పేజీ తరువాయి)

సమయాన్ని తగ్గించడానికి విదేశీ వ్యవహారాల శాఖ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని విశాఖపట్నం, భీమవరం, విజయవాడ, తిరుపతి సేవాకేంద్రాలు శనివారాల్లోనూ సేవలందించనున్నాయి. ఇందులో భాగంగా ప్రతి శనివారం 2,200 స్లాట్‌లను విడుదల చేయనున్నారు. అవి బుధవారం ఉదయం నుంచి అందుబాటులో ఉంటాయి. దరఖాస్తులు ఎక్కువగా వస్తుండటంతో.. సాధారణ పనిదినాల్లో తిరుపతి సేవా కేంద్రంలో 100, విజయవాడ కేంద్రంలో 50 స్లాట్లు అదనంగా కేటాయించనున్నారు.

విశాఖలో సిరివెన్నెల కుటుంబానికి 500 గజాల స్థలం

విశాఖపట్నం (గ్రామీణభీమిలి) న్యూస్‌టుడే: దివంగత సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం విశాఖ నగర పరిధిలో 500 గజాల ఇంటి స్థలాన్ని వారి కుటుంబానికి కేటాయించింది. జీవీఎంసీ ఎనిమిదో వార్డు ఎండాడ రెవెన్యూ పరిధి సాగర్‌నగర్ సర్వే నం. 138లో ఉన్న స్థలాన్ని మంజూరు చేసినట్లు భీమునిపట్నం ఆర్డీవో ఎస్. భాస్కరరెడ్డి చెప్పారు.

రేపు తిరుపతి జిల్లాకు గవర్నర్

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: తిరుపతి జిల్లాలో 3 రోజుల పాటు గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గవర్నర్ గురువారం మధ్యాహ్నం వైయస్ఆర్ జిల్లా ఒంటిమిట్ట నుంచి బయలుదేరి సాయంత్రం తిరుపతి చేరుకుని బస చేస్తారు. శుక్రవారం శ్రీవేంకటేశ్వర వేదిక్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొంటారు. మధ్యాహ్నం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. సాయంత్రం తిరుమల చేరుకుని బస చేస్తారు. శనివారం శ్రీవారిని దర్శించుకొని తిరుగు ప్రయాణమవుతారని కలెక్టర్ తెలిపారు.

గ్రహం అనుగ్రహం

26–4–2023 బుధవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం; ఉత్తరాయణం; వసంత రుతువు; వైశాఖ మాసం; శుక్లపక్షం
షష్ఠి: ఉ. 11-09 తదుపరి సప్తమి
పునర్వసు: పూర్తి
వర్జ్యం: సా. 5-28 నుంచి 7-13 వరకు
అమృత ఘడియలు: తె. 3-59 నుంచి 5-44 వరకు
దుర్ముహూర్తం: ఉ. 11-31 నుంచి 12-22 వరకు
రాహుకాలం: మ. 12-00 నుంచి 1-30 వరకు
సూర్యోదయం: ఉ.5.41; సూర్యాస్తమయం: సా.6.13

ఎండాకాలం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
అనంతపురం	41.0	27.1
కర్నూలు	39.0	28.0
కడప	39.0	27.0
రాజమహేంద్రవరం	39.0	26.5
శ్రీకాకుళం	39.0	26.0
తాడేపల్లిగూడెం	37.0	26.1
తిరుపతి	36.8	27.0
ఆదిలాబాద్	36.8	24.4
రామగుండం	36.4	26.2
విజయవాడ	36.2	26.9
హైదరాబాద్	36.0	24.9
ఒంగోలు	35.6	28.5
విజయనగరం	35.0	28.0
నెల్లూరు	35.0	28.0
గుంటూరు	35.0	26.0
కరీంనగర్	35.0	22.0
విశాఖపట్నం	34.8	26.0
సూర్యాపేట	34.5	29.5
నరసాపురం	34.0	26.6